తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
10 మే 2024
పేజీలు : 08

## బీజేపీకి కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీయే కాదు..!

### అంబేడ్కర్‌ను అవమానించిన కాంగ్రెస్‌కు రిజర్వేషన్ల గురించి మాట్లాడే అర్హత లేదు

### గతంలో రాజ్యాంగాన్ని అడ్డుకున్నదే కాంగ్రెస్




**బిజెపి పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మే 9(జనంసాక్షి):** నరేంద్రమోడీ అభివృద్ధిని చూసి ప్రజలు ఈ సారి కూడా బిజెపి ప్రభుత్వాన్నే ఎన్నుకోవాలని చూస్తున్నారని ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు అసలు పోటీయే కాదని పార్లమెంట్‌లో కూడా ఆ రెండు పార్టీలు బిజెపి గెలుపును ఆపలేవు అని బిజెపి నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గత పది సంవత్సరాలుగా దేశంలో నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్రాలను అభివృద్ధి పథంలో తీసుకు వెళుతూ ఉంటే కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు అభివృద్ధి నిరోధకులుగా మారి కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని అలాంటి పార్టీలను ఓడించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో ఏడు నియోజకవర్గాలలో ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని కాంగ్రెస్ బిఆర్ఎస్ లో ప్రజలను మోసం చేసేందుకు బిజెపి పై రాజ్యాంగ మారుస్తారని తప్పుడు వ్యాఖ్యలు చేయడం జరుగుతుందని దానిని తిప్పికొట్టి బిజెపిని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక పాలన వల్లే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలలో బిజెపి విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని నేడు రిజర్వేషన్లు మార్పు రాజ్యాంగం ఎత్తివేత అంటూ..6లో..

## శ్రీనివాసపురం గ్రామాన్ని మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతా

**వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి** 6లో..



**వనపర్తి బ్యూరో మే09 (జనంసాక్షి)** ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వనపర్తి పట్టణం 8వ వార్డు శ్రీనివాసపురం, పెద్దమందడి మండలంలో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. సందర్భంగా ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యేకు డప్పు వాయిద్యాల మధ్యన ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసపురం నా సొంత గ్రామం అని శ్రీనివాసపురంను మోడల్ వార్డుగా తీర్చిదిద్దుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ప్రజలకు మోసం చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- కారు గుర్తుకు ఓటు వేసి కాసానిని గెలిపించండి
- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**గండిడ్ మే 9 (జనం సాక్షి)** అసెంబ్లీ ఎన్నికల ముందు 6 గ్యారంటీల ఆశ చూపి కాంగ్రెస్ ప్రజలను మోసంచేసి అధికారంలోకి వచ్చిందని, ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళ ఉచిత బస్సు పథకాన్ని తప్ప ఏ పథకాన్ని అమలు చేయలేదని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్ర రెడ్డి అన్నారు. గురువారం గండీడు, మహమ్మదాబాద్ మండలాలకు సంబంధించి నంచర్ల గేట్ వద్ద ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆమె పాల్గొని ప్రసంగించారు. 6 గ్యారంటీలతో ప్రజలను మోసగించిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలనీ ఆమె పిలుపునిచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తుందని ఆమె ఆరోపించారు. గ్రామాల్లో గేట్ల వద్ద మహిళలు కనిపిస్తే ఆర్టీసీ బస్సులు ఆపడం లేదని, దీంతో మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె ఆరోపించారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి , ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షలపై లేనిపోని ఆరోపణలు చేస్తూ పథకాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆమె విమర్శించారు. 6లో..

## గులాబి మయమైన రాజీవ్ రహదారి

- కరీంనగర్‌లో రోడ్ షోకు వెళ్తుండగా కుకునూరు పల్లి, దుద్దెడ గ్రామాల్లో స్వాగతం
- కార్యకర్తలకు అభివాదం చేసిన కేసీఆర్



**కొండపాక,మే 9(జనం సాక్షి):** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కుకునూరు పల్లి మండల కేంద్రంలో, కొండపాక మండలం దుద్దెడ రాజీవ్ రహదారి పైన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.జై తెలంగాణ.. జై కేసీఆర్ ముక్తకంఠంతో అంటూ నినాదాలు చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కరీంనగర్‌కు వెళ్తున్న క్రమంలో కుకునూరుపల్లి, దుద్దెడలో కేసీఆర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు అభివాదం చేశారు. ఆయనకు స్వాగతం పలికేందుకు గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు తరలిరావడంతో రాజీవ్ రహదారి గులాబీమయంగా మారింది. మహిళలు మంగళహారతులతో ఎదురు వచ్చి కెసిఆర్ కు హారతి పట్టారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, భారత జాగృతి సమితి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, పార్టీ మండల అధ్యక్షుడు,నూనె కుమార్ యాదవ్, రైతుబంధు సమితి మండల మాజీ కోఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య, నాయకులు మాజీ ఎంపీపీ రాధా కిషన్ రెడ్డి, రామ్మోహన్, శంబయ్య, దోమల ఎల్లం యాదవ్, అంజి, ఏమల్ల రాజిరెడ్డి, పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, పిల్లి నాగరాజు, శేఖర్, రాముల యాదగిరి, జిర్ర రాజు, మంద శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాజిరెడ్డి, చింతల శ్రీనివాస్, ముస్త్యాల కనకయ్య,శ్రీశైలం యాదవ్, జైపాల్, పబ్బోజు సతీష్ , దుర్గా ప్రసాద్ , చిక్కుడు భాను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే మహబూబ్ నగర్ అభివృద్ధి సాధ్యం

## మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
కాంగ్రెస్‌తోనే మహబూబ్ నగర్ అభివృద్ధి సాధ్యమని మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ చేపట్టిన గుడి గట కార్యక్రమంలో గురువారం భాగంగా ఆయన పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల శ్రీ రామాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ఎన్నికల ప్రచార కరపత్రాలను స్వామివారి పాదాల దగ్గర ఉంచి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత మొదటిసారి మన పాలమూరు ప్రాంతానికి చెందిన దివంగత మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రి అయ్యారని , అనంతరం మన పాలమూరు కు చెందిన పులిబిడ్డ రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు కాబట్టి మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, మనమందరం ఆయనకు మద్దతుగా నిలవాలని, అందుకే ఆయన పంపించిన దూతగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీచంద్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. శాసనసభ ఎన్నికల్లో ఎలాగైతే కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలిపారో, అదేవిధంగా మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ర రెడ్డికి సంపూర్ణ మద్దతు ఇచ్చి ఘన విజయాన్ని చేకూర్చాలని ఆ శ్రీ సీతారాముల దేవాలయంలో పూజలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. పట్టణ మరియు పార్లమెంటు నియోజకవర్గంలోని ప్రజలందరికీ శ్రీ సీతారాముల వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మహబూబ్ నగర్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని, అందుకే ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ఎంపీగా చల్లా వంశ చంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, పుల్ల నరజ విట్టల్ రెడ్డి, అంజద్ కృష్ణ నాయక్ రామకృష్ణ వాజ్ రవి ప్రకాష్ ముక్తార్ ఖాన్‌లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# వంశీచందర్ రెడ్డిని గెలిపించి రేవంత్‌కు కానుక ఇద్దాం

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు శంకర్ లింగం

**మాగనూరు మే 09 (జనం సాక్షి):**
పాలమూరు కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డిని గెలిపించి సిఎం.రేవంత్ రెడ్డికి కానుకగా ఇద్దామని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు శంకర్ లింగం అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా గురువారం ఉదయం మండలంలోని కోల్వూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో 6 గ్యారంటీలను ఓటర్లకు వివరించారు, ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకం, సబ్సిడీ గ్యాస్, 200 యూనిట్లు ఉచిత కరెంటు, రైతు బంధు ఇచ్చామని తెలిపారు, పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ ను గెలిపించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతిగా ఇద్దాం అని అన్నారు. ఈ ప్రచారంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్ద రాములు, నాయకులు పోతుల రాము, అంజప్ప, బంగి ఆశప్ప ,బుర్ర బాలప్ప, బి సురేష్ ,గొల్ల నర్సింలు, డాక్టర్ నాగప్ప, ఎం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
జిల్లా మెడికల్ కళాశాలకు సంబంధించిన విద్యార్థుల కోసం అన్ని సదుపాయాలు, సౌకర్యాలతో వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. నారాయణపేట పట్టణంలోని బృందావన్ కాలనీలో గల గొల్ల బాలప్ప అపార్ట్ మెంట్‌లో మెడికల్ కళాశాల విద్యార్థుల కోసం తయారు చేస్తున్న వసతి గృహాన్ని గురువారం కలెక్టర్ పరిశీలించారు. విశాలమైన గదులలో నలుగురు విద్యార్థులు ఉండేలా అన్ని వసతులు కల్పించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఇంకా మిగిలిపోయిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరిడెంట్ డాక్టర్ రంజిత్ కుమార్, అపార్ట్ మెంట్ యజమాని గొల్ల బాలప్ప తదితరులు పాల్గొన్నారు.



# చలో మక్తల్ జన జాతర సభను జయప్రదం చేయండి

## పల్లె సురేష్

**కృష్ణ మే 09 (జనం సాక్షి)**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు మక్తల్ జన జాతర సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాలు మేరకు కృష్ణ మండలంలో వివిధ గ్రామాల నుండి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ యూత్ కాంగ్రెస్ నాయకులు,పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, రైతులు యువకులు, పాల్గొని విజయవంతం చేయాలని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పల్లే సురేష్, మరియు మండల సీనియర్ నాయకులు అన్వర్ సర్ప రాజ్, మహేష్, సబ్బార్ అలీ కోరారు.

# కారు గుర్తుకు ఓటువేసి బిఆర్ఎస్‌ను గెలిపించండి

## దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
గత పది ఏళ్లుగా రాష్ట్రాన్ని, మహబూబ్ నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినందుకుగాను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్‌ను గెలిపించాలని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రజలను కోరారు. మహబూబ్ నగర్ రూరల్ మండలం గాజులపేట, కొత్తకోట మండలం కానాయపల్లి, నిర్విన్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గాజులాపేట గ్రామానికి రుణపడి ఎంతో రుణపడి ఉన్నానని, తను మూడుసార్లు ఎన్నికల్లో పోటీ చేస్తే నియోజకవర్గంలో అన్ని గ్రామాల కన్న ఎక్కువ మెజారిటీ ఇచ్చిన గ్రామమని, అందుకే ఈ గ్రామానికి ఎప్పుడు రుణపడి ఉంటారని ఆయన అన్నారు. కేసీఆర్ హయాంలో రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ పాలనలో రైతులకు సకాలంలో రైతుబంధు, రుణమాఫీ, నిరంతర కరెంట్, రైతు భీమా ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే విద్యుత్ కోతలు, తాగునీటి సమస్యలతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కావస్తున్నా రైతుల గురించి, ప్రజా సమస్యల గురించి ఏనాడూ పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. సాగునీరు లేక పండించిన కొద్దిపాటి పంటలను కూడా ప్రభుత్వం కొనడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే ప్రజలందరూ కారు గుర్తుపై ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి ని భారీ మెజార్టీతో గెలిపించి, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బ్యాలెట్ నమూనా లో క్రమసంఖ్య 3 పై కారుగుర్తు కు ఓటు వేయాలని ఆయన కోరారు.

# ఎంపీగా గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపిస్తే మన ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది



## కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగుల పుల్లారెడ్డి

**గండీడ్ మే 9 (జనం సాక్షి)**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గండేడ్ మండలం వెన్నచెడు గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగుల పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ బోయిని గోపాల్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కోటాల చిన్నయ్య, మాజీ ఎంపిటిసి ఆశన్న గౌడ్, సోషల్ మీడియా మండల కో–ఆర్డినేటర్ పులిందర్ రెడ్డి, రంగారెడ్డి పల్లి లో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, జిన్నారం గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆసిరెడ్డి తన అనుచరులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగుల పుల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విజేందర్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు . ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేసిందన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్కు ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు ఖాయమని వారు బీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శరణప్ప , మైసగళ్ల బాలయ్య, పాలేపల్లి చంద్రయ్య, ఆలేటి నరసింహులు, రాములు గౌడ్, దొడ్డ రాములు, దొడ్డే బసప్ప, నిరటి బసప్ప, రవీందర్ గౌడ్, గువ్వల వెంకటయ్య, ప్రశాంత్ రెడ్డి, కొమ్మూరు నరేష్, ప్రవీణ్ గౌడ్, ఎండి ఆసిఫ్, ఎండి చోటు, ఏకుల పెంటయ్య, వడ్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు మద్యం పంపిణీ ఉచిత కానుకల పంపిణీపై గట్టిగా ఉంచాలి

## ఎన్నికల పరిశీలకులు షేవాంగ్ గ్యాచో భూటియా

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం పంపిణీ, ఉచిత కానుకల పంపిణీపై గట్టి నిఘా ఉంచాలని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు షేవాంగ్ గ్యాచో భూటియా, ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగ స్వామిలు అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రవి నాయక్‌తో కలిసి ఎక్సైజ్, పోలీస్, వాణిజ్య పన్నుల శాఖ, ఇన్ కంటాక్స్ శాఖల అధికారులు, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి ఎల్‌డియంతో సమావేశం నిర్వహించి ఎన్నిక ల సందర్భంగా తీసుకుంటున్న చర్యలపై పలు సూచన లు చేశారు. చెక్ పోస్టల వద్ద అన్ని వాహనాలు తనిఖీ లు చేయాలని సూచించారు. బ్యాంక్‌లలో అనుమానిత లావాదేవీలు, గూగుల్‌పే, యుపిఐ, ఫోన్‌పే ద్వారా మల్టిపుల్ ట్రాన్సాక్షన్‌లపై బ్యాంక్ అధికారులు పరిశీలి ంచాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు. బస్ స్టాండ్, రైల్వేల ద్వారా డబ్బు, మద్యం రవాణాపై కూడా నిఘా ఉంచాలన్నారు. క్యూ ఆర్ కోడ్, కూ పన్స్ ద్వారా చెల్లింపులుపై కూడా దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ జి.రవి నాయక్ మాట్లాడుతూ ఎన్నికలలో వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అధికారులు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశం లో వివిధ శాఖల అధికారులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్‌లను తరిమికొడదాం

- ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ద్వారానే సాధ్యం
- భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ జెండాను ఎగురవేద్దాం
- సీపీఐ మండల కమిటీ సభ్యుడు కత్తుల భాస్కర్ రెడ్డి

**చేర్యాల మే 09 (జనం సాక్షి):**

మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డినీ గెలిపించాలని, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించి భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని సిపిఐ మండల కమిటీ సభ్యులు కత్తుల భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ప్రచారాన్ని నిర్వహిస్తూ ఇల్లు ఇల్లు తిరుగుతూ వాడవాడల ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు.



బిజెపి పార్టీ గత పది సంవత్సరాల కాలంలో ఈ దేశానికి చేసింది, ఒరిగిందేమీ లేదని అన్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటుపరం చేసి బడా పెట్టుబడిదారులకు అప్పనంగా అమ్మేస్తూ భద్రత లేకుండా చేస్తుందని విమర్శించారు. పెట్రోల్ డీజిల్ ధర, వంటగ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు అడ్డగోలుగా పెంచి, సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ దొర తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోట వెంకటస్వామి, జింకల మోహన్, జిల్లా వెంకటేశం, పెంబర్ల కనకయ్య, లేగల కృష్ణ, తాళ్లపల్లి పరశురాములు, పెంబర్ల యాదయ్య, బోకూరి మల్లారెడ్డి, జింకల బుచ్చయ్య, కత్తుల సాయి రెడ్డి, తుప్పుడు నరసయ్య, లింగంపల్లి సురేష్, కొక్కొండ కిష్టయ్య, కోట సోమరాజు, పెద్ద ఉట్ల మహేందర్ రెడ్డి, పోరెడ్డి వెంకటేశం, అప్పల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వంశీచంద్రరెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం

**ఆత్మకూర్/వనపర్తి ఏప్రిల్ 9 (జనం సాక్షి)**

అమరచింత మండల కేంద్రంలో మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ కల్లు గీత సెల్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ జిల్లా ప్రధాన అయూబ్ ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వంశీచంద్రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందని అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ విశ్వసిస్తున్నారని ఇంటింటి ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వంశి చందర్ రెడ్డి గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలతో పాటు మరికొన్ని హామీలు అదనముగా నెరవేర్చ సత్తా కాంగ్రెస్ పార్టీకి ఉందని వారు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచులు వెంకటేశ్వర రెడ్డి, పెద్ద బుచ్చిరెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, బాలస్వామి చిన్న బుచ్చిరెడ్డి, చాకలి నరసింహ రాచాల వెంకటరెడ్డి, కేజీ తిరుపతిరెడ్డి ప్రకాష్ రెడ్డి, పురం వెంకటేశ్వర రెడ్డి రాచాల కళ్యాణ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రవి భరతు మంగలి రాఘవేంద్ర పాల్గొన్నారు.

# జోరుగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**మల్దకల్ మే 9 (జనం సాక్షి)**



గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని ఎల్కూర్,అమరవాయి,కుర్తి రావులచెరువు,నీలిపల్లి,చర్ల గార్లపాడు తదితర గ్రామాల లో గురువారం కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లురవికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ, జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ ఆదేశానుసారం గ్రామాలలో పర్యటించి ఇంటింటి ప్రచారం చేశారు. రాహుల్ గాంధీ ప్రకటించిన 5 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఏఐసిసి గద్వాల నియోజకవర్గ సమన్వ యకర్త సురేఖ మల్దకల్ మండల నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరవాయి మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, ఓబిసి జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, రాజశేఖరరెడ్డి, మల్లెందొడ్డి మద్దిలేట్టి, గోపాల్, కుర్తి రావుల చెరువు భగవంతు, నర్సింహులు, మహబూబ్ అలీ తిమ్మప్ప, ప్రకాశ్, వెంకటన్న, డికె.అంజి, పురుషోత్తం, మల్లికార్జున్, లక్ష్మణ్, జంగం శేఖరయ్య, కర్ణ, తిమ్మప్ప, ధోని ఆంజనేయులు, తిప్పన్న, సామేల్, అడ్డాకుల బొజ్జన్న, లక్ష్మన్న పాల్గొన్నారు.

# రాజన్న ఆలయానికి ఒక్క పైసా ప్రకటించకుండా అరచేతిలో వైకుంఠం చూపించిపోయిన మోడీ

## కోహెడ కార్నర్ మీటింగ్‌లో కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

**కోహెడ మే 09 (జనం సాక్షి):**

దేవుడి పేరుతో రాజకీయం చేసే ప్రధాని నరేంద్రమోడీ వేములవాడలో ఎన్నికల సభ కోసం వచ్చి రాజన్నను దర్శించుకుని కనీస నిధులు అయినా ప్రకటించలేదని రూపాయి హామీ ఇవ్వకుండా ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి పోయారని వారణాసిని వేల కోట్లతో అభివృద్ధి చేసిన మోడీ దక్షిణకాశీ గా ప్రసిద్ధి చెందిన వేములవాడ రాజన్నకు ఎందుకు నిధులు కేటాయించలేదని కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ప్రశ్నించారు. మండల కేంద్రంలో గురువారం హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవీందర్ రావులతో కలిసి రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ మోడీకి దేవుళ్ళ పేరుతో రాజకీయాలు చేసుడే తప్ప వేములవాడ రాజన్నకు చిల్లిగవ్వ ఇవ్వడం లేదన్నారు. బండి సంజయ్ తన రాజకీయ భవిష్యత్ కోసం మాత్రమే ప్రజల మనోభావాలతో ఆడుకుంటు న్నాడే తప్ప అభివృద్ధి కోసం చేసిందేమీ లేదని పేర్కొన్నారు. బండి సంజయ్ ఐదేళ్లలో ఐదు రూపాయలు తేలేదని కనీసం ఒక్క గుడికి లేదా బడికి నిధులు తేలేదని ఏం పని చేయని బండి సంజయ్‌కి ప్రజలు ఎందుకు ఓట్లు వేయాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మార్పు తెస్తామంటే ప్రజలు నమ్మి ఓట్లు వేసి ఆగమయ్యారు. కరీంనగర్–మనోహరబాద్ కు రైల్వేలైన్‌ను తెచ్చానని వినోద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ



కీర్తి–సురేష్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, రాష్ట్ర నాయకులు రవీందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటస్వామి, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, నాయకులు మహేందర్, శ్రీకాంత్, రహీం, శంకర్, వంశీధర్ రెడ్డి పార్టీ కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

## పురుషోత్తం రెడ్డి

**మాగనూరు మే 09 (జనం సాక్షి):**

బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని బిజెపి నాయకులు పురుషోత్తం రెడ్డి అన్నారు. మాగనూరు మండల కేంద్రంలో గురువారం బిజెపి అభ్యర్థి అరుణమ్మను గెలిపించాలని బిజెపి గెలిస్తే అభివృద్ధి సాధ్యమని బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ నాయకులు రాంగోపాల్ శెట్టి మాజీ సర్పంచ్ నర్సింలు, సుదర్శన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పూజారి ప్రభు, సురేష్ రెడ్డి, చాకలి వాబయ్య, వాకిటి బాలరాజ్, డీలర్ వాబయ్య, చాకలి లింగప్ప, ఆంజనేయులు గౌడ్, భరత్ కుమార్, సుమన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

## ఆర్ఎస్పీని గెలిపిద్దాం:పార్లమెంటుకు పంపిద్దాం

**మల్దకల్ మే 9 (జనం సాక్షి)**

మండలం పరిధిలోని అమరవాయి గ్రామంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ బలపరిచిన ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కి మద్దతుగాగద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపిటిసి పెద్ద గోపాల్ రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి పెద్ద గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత కేసీఆర్‌కి దక్కుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తూమ్ కృష్ణారెడ్డి తిమ్మారెడ్డి, నడిపి మదిలేటి, డబ్బారంగన్న, మహేష్, పల్లెంతిమ్మప్ప, శ్రీధర్ గౌడ్, గోపాలు, మార్కు, మేస్త్రి నాగన్న, బుడ్డన్న, శేఖర్, రాములు, మాణిక్యం, భాష, కురువ వెంకటరాములు, పెద్ద వెంకటరాములు, కృష్ణయ్య, రాజు, వెంకటన్న గ్రామ ప్రజలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.





# గ్రామ గ్రామాన బిజెపి ప్రచారం చేసిన నాయకులు

**మల్దకల్ మే 9(జనం సాక్షి)**

మండల పరిధిలోని అమరవాయి,విఠలాపురం,మల్దకల్,గ్రామలలో గురువారం ఇంటింటి ప్రచారంలో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు రాముడు ఇంటింటి ప్రచారం చేపట్టారు.బిజెపి నాయకుడు దామ నాగరాజు దామ వెంకటేష్ తన కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం చేశారు. అమరవాయి గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో విష్ణు, సందీప్ రెడ్డి, మాజీ సర్పంచ్ తిమ్మన్న, మీసాల కృష్ణయ్య గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఉచిత బియ్యం పంపిణీ, కరోనా ఫ్రీ వ్యాక్సిన్, సిసి రోడ్లు, టాయిలెట్స్, సబ్సిడీ ఎరువులు రైతు వేదికలు ఆయుష్మాన్ భారత్ ఫసల్ బీమా పథకం గ్రామపంచాయతీలకు నేరుగా వచ్చే ప్రతి రూపాయి కూడా బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇస్తున్న బడ్జెట్ 500 సంవత్సరాల నుండి ఎన్నో కలలు కన్నా రామ మందిరం కూడా నెరవేర్చారు. మోడీజీ కాబట్టి మన ప్రియతమ నేత నరేంద్ర మోడీని మూడవసారి ప్రధాని చేయాలని గ్రామ ప్రజలను కోరడం జరిగింది.నాగర్ కర్నూల్ బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ కి మద్దతుగా కమలం పువ్వు పై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల అధ్యక్షులు పాల్వాయి రాముడు, సీనియర్ నాయకులు దామనాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి,మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు దర్సెల్లి, లాజర్, ఖాజా మైనుద్దీన్, కిషోర్ అడ్డాకుల గోకారన్న, ఆంజనేయులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ రైతుల సంక్షేమంకై వంద శాతం కృషి చేస్తుంది

### కాంగ్రెస్ రాజ్య యువ నాయకుడు రవి బోస్ రాజు రాయచూర్

**కృష్ణ మే 09 (జనం సాక్షి)**

మండలం గుడెబల్లూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని టైరోడ్ దగ్గర గురువారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సందర్భంగా కాంగ్రెస్ రాజ్య యువ నాయకుడు రవి బోస్ రాజ్ రాయచూర్ ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థి చెల్లా వంశీ చందర్ రెడ్డిని కృష్ణ మండలంలో వివిధ గ్రామాల ప్రజలు రైతులు, ఎస్సీ, ఎస్టీ,మైనారిటీలు, మే 13 న జరగనున్న ఎన్నికల్లో చేయి గుర్తుకు అత్యధిక మెజార్టీలో గెలిపించేలాగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుడు లాగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ లక్ష, మెజార్టీతో వస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రైతు భరోసా అందజేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం వంద శాతం కృషి చేస్తుందని అన్నారు. ఆగస్టు 15 వ తేదీలోగా 2 లక్షల రుణమాఫీ కచ్చితంగా పూర్తి చేస్తున్నారని భరోసా ఇచ్చారు. ఎంపిటిసి వాకిటి లక్ష్మీనారాయణ, శివరాం రాజు, చందపూర్ నాగప్ప, ఎం కృష్ణమూర్తి, బుల్లి నాని, మహేష్, రామారావు, సోమ సంతోష్, గుడేబల్లూర్ గ్రామ, కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# మోదీ నాయకత్వంలోనే దేశం అభివృద్ధి

- బిజెపితోనే నిరుద్యోగులకు ఉపాధి అవకాశం
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి

**వనపర్తి బ్యూరో మే09 (జనం సాక్షి)**

నరేంద్ర మోడీ నాయకత్వంలోనే భారతదేశం అభివృద్ధి చెందుతుందని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వనపర్తి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి మండల బిజెపి అధ్యక్షులు సంందా వెంకటేష్ ఆధ్వర్యంలో వనపర్తి మండల పరిధిలోని దత్తాయపల్ల పెద్దతండ లోఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి ప్రచారం



నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూమూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అఖండ మెజార్టీతో గెలవడం ఖాయం అని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ని భారీ మెజార్టీతో గెలిపించాలని కమలం గుర్తుకు ఓటు వేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయకపోవడం మహిళలకు తులం బంగారం మహిళలకు 2500 రూపాయలు 4000 రూపాయలు పెంచను ఇస్తామని చెప్పి ఇంతవరకు ఆర్ గ్యారంటీలు అమలు చేయకపోవడం ప్రజలు విశ్వసించలేరనీ బిఆర్ఎస్ను కాంగ్రెస్ను నమ్మే పరిస్థితిలో గ్రామాల్లో ప్రజల దగ్గరకు వెళ్తే నరేంద్ర మోడీకి ఓటు వేస్తామని మహిళలు యువకులు అన్ని సామాజిక వర్గాల ప్రజలు తెలియజేస్తున్నారు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సాతర్ల రామకృష్ణ, భూత అధ్యక్షులు మల్లేష్ సాతర్ల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల్‌ను దోచుకున్నది కాక పాలమూరు వచ్చిన అరుణ

- అరుణమ్మకు కురుబ కులస్తులు ఓటుతో బుద్ధి చెప్పాలి
- గద్వాల్ చైర్ పర్సన్ సరిత

**మాగనూరు (జనం సాక్షి):**

గద్వాల్‌ను దోచుకున్నది చాలక డికే అరుణ ఇప్పుడు పాలమూరు ఎంపి అభ్యర్థిగా వచ్చినదని గద్వాల్ జెడ్పీ చైర్మన్ సరిత ఆరోపించారు. గురువారం మాగనూరు మండలంలోని నేరడుగం వర్క్యూర్ కొత్తపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాకు బీసీ సామాజిక వర్గానికి చెందిన కురుబ కులానికి ఎమ్మెల్యే టికెట్ అవకాశం ఇచ్చిందన్నారు. ఎమ్మెల్యే గెలిస్తే మంత్రిగా అవకాశం ఉండేదన్నారు కానీ డీకే అరుణమ్మ జీర్ణించుకోలేక కుట్ర పని నన్ను ఓడ గొట్టిందన్నారు. కనుక కురుబ కులస్తులు డీకే అరుణమ్మకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు, ఇసుక దందా సారా దందా కళ్ళు దందా లే అధిక ప్రాధాన్యమని గద్వాల్ నుండి దోచుకున్నది సరిపడక మహబూబ్నగర్ పార్లమెంట్ పరిధిలోని అక్రమంగా దోచుకోవడానికి ఈ ప్రాంతంపై కన్ను పడ్డదన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల 90% ఓట్లు ఉన్న అగ్రకులానికే వతస్సు పలుకుతున్నారన్నారు. మహబూబ్నగర్లో డీకే అరుణమ్మను ఓడగొట్టాలనీ పిలుపునిచ్చారు. రెండవ నెంబర్ కాంగ్రెస్ గుర్తుపై ఓటు వేసి వంశీచందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలనీ కోరారు. అనంతరం ఆయా గ్రామాలలో సరితమ్మ ను కురుబ కులస్తులు ఘనంగా సన్మానించారు, ఈ ప్రచారంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ రవి కుమార్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు ఆనంద గౌడ్, నాయకులు శివరాంరెడ్డి, కోళ్ల వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ గౌడ్ వైస్ ఎంపీపీ దూల తిప్పయ్య, రవికుమార్ ,మాజీ సర్పంచ్ రాజు, వేణుగోపాల్, గడ్డం నరేష్ ,యువ నాయకులు వేణు గౌడ్, కొత్తపల్లి శేఖర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్ ఫైనాన్స్

**తెలకపల్లి మే 9 (జనం సాక్షి)**

తెలకపల్లి రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాల వద్ద తాము పండించిన వరి ధాన్యాన్ని విక్రయించాలని నాగర్ కర్నూల్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్ ఫైనాన్స్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని వారు సందర్శించారు ఈ సందర్భంగా వారు మాయిచ్చర్ మీటర్ తో తేమ శాతాన్ని పరిశీలించారు.14 శాతం తేమ ఉంటేనే వడ్లు కొనుగోలు చేయాలని సూచించారు. వడ్లు మొదటి



ఏ గ్రేడు క్వింటాల్కు 2203 రూపాయలు, సాధారణ గ్రేడు 2183 రూపాయలు ఒక క్వింటాలుకు ధర ఉంటుందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చేటప్పుడు భూమి పట్టా పాస్ పుస్తకం,ఆధార్ కార్డు మరియు బ్యాంకు అకౌంట్ పాస్ పుస్తకం మరియు ఏఈఓ ధ్రువీకరణ పత్రం వంటివి తీసుకొని రావాలని సూచించారు. వీటి ద్వారా ట్యాబ్ యందు నమోదు చేయబడుతుంది కాబట్టి నేరుగా రైతు యొక్క బ్యాంకు ఖాతాకు జమ చేయబడుతుంది కావున అందరూ రైతులు సకాలంలో అమ్మటానికి ఐకెపి కేంద్రాలు 1)పెద్దూరు 2) గట్టునెల్లికుదురు. 3) గట్టు రాయిపాగుల. 4)గౌతం పెల్లి. 5)తెలకపల్లి టు. 6)కారువంగా 7)నడిగడ్డ ఏడు సెంటర్లు ఐకెపి ద్వారా నిర్వహిస్తున్నారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఎం వెంకటేష్ ఫైనాన్స్ తోపాటు ఏపిఎం నిరంజన్ ఏఈఓ రాధిక, కమిటీ సభ్యులు స్వాతి, సీసీలు నరసింహ, సుకునయ్య, వివో ఏలు పరహత్ బేగం, మహేశ్వరి, ఆంజనేయులు భార్గవి, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**ఆత్మకూర్/వనపర్తి ఏప్రిల్ 9 (జనం సాక్షి)**

అమరచింత మున్సిపాలిటీకి చెందిన పలువురు టిఆర్ఎస్ నాయకులు గురువారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి టిపిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశవ నాగరాజ్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మహిపాల్ దిన కుమార్ నయ్యర్ పాష కేపీ గోపి నెబుక నెజర్ కాజా సాకలి శ్రీనివాసులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో అవినీతి సహించలేక తమ పార్టీలో చేరారని కేశం నాగరాజు గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వీరికి సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యప్ప కాంతో పాటు పాల్గొన స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మల్లురవి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం



### వనపర్తి డిసిసిబి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్

**శ్రీరంగాపూర్ మే 9 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంతో పాటు శ్రీరంగాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పోచమ్మ గుడి దగ్గర పూజలు నిర్వహించి గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మల్లు రవిని గెలిపించాలని ప్రచారం నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మన అందరి ప్రియతమ నాయకుడు మల్లురవికి అత్యధిక ఓట్లతో వేసి వేయించి మెజార్టీతో గెలిపించాలని మన వనపర్తి నియోజకవర్గాన్ని మరియు శ్రీరంగాపూర్ మండల అభివృద్ధికి అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి అభిమానించి హాంకారపూరితమైనటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపే ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ పార్టీకి ఏ విధంగా అయితే పట్టం కట్టాలో అదేవిధంగా ఈ పార్లమెంట్కు ఎన్నికల్లో కూడా బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వాలని కోరారు. ఇక్కడ రాష్ట్రంలో గాని అక్కడ కేంద్రంలో గాని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీ నారీ హామీలకు తప్పకుండా ప్రజలకు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల అధ్యక్షుడు రాములు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, బీసీ సెల్ అధ్యక్షులు రాజా గౌడ్, కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, కుమ్మరి గోవిందు, వాయువుద్దీన్ కురుమన్న, మాజీ సర్పంచ్, వెంకటస్వామి ఉప్పరి కృష్ణయ్య, జలకాని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే గీత కార్మికుల సంక్షేమం

- మల్లు రవికి గౌడ సంఘం మద్దతు
- రాష్ట్ర కల్లుగీత సహకార సంఘ చైర్మన్ బాలరాజు గౌడ్



**నాగర్ కర్నూల్ ఆర్సీ మే 09(జనం సాక్షి):** నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే కల్లుగీత కార్మికులకు న్యాయం జరుగుతుందని, నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి గౌడ సంఘం పూర్తి మద్దతు ఇస్తామని రాష్ట్ర కల్లుగీత సహకార సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలరాజు గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాలరాజు గౌడ్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాల బిజెపి, టిఆర్ఎస్ పాలనలో గౌడ సామాజిక వర్గానికి ఆశించిన స్థాయిలో సంక్షేమ ఫలాలు అందలేదని ఓట్ల కోసమే ఇరు పార్టీలు గౌడ కులస్తులను చూశారే తప్ప వారి అభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ సామాజిక వర్గానికి కల్లుగీత కార్మికులకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ హామీ ఇవ్వడమే కాకుండా రిజర్వేషన్ కల్పిస్తామని ఫెస్టివల్ లో పొందుపరిచారని ఆనంద వ్యక్తం చేశారు. అదేవిధంగా గౌడ కులస్తులకు మద్యం దుకాణాల్లో 25% రిజర్వేషన్ కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్క గీత కార్మికుడికి నెలకు 5000 రూపాయల పెన్షన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ కుల గణన చేసి గౌడ జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలు గౌడ కులస్తులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. గౌడ కుల కల్లు గీత 14 సహకార సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి భారీ మెజార్టీతో డాక్టర్ మల్లు రవిని గెలిపిస్తామని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని గౌడ కులస్తులు ఏకమై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే వంగ మోహన్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ వెంకన్న గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగ పకీరయ్య గౌడ్, పట్టణ అధ్యక్షుడు నాగరాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యం గౌడ్, సహాయ కార్యదర్శి భాస్కర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గౌడ కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చల్లా వంశీచంద్ రెడ్డికి మద్దతుగా సంగంబండలో ఇంటింటి ప్రచారం

**మక్తల్, మే 9 (జనం సాక్షి):** మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి మద్దతుగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశానుసారం మక్తల్ మండలం సంగం బండ గ్రామంలో గురువారం కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు జి. బాలకృష్ణ రెడ్డి, గవినోళ్ల గోపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటేసి చల్లా వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నారెడ్డి, కేశవరెడ్డి, సంతోష్, వెంకట్ రెడ్డి గజలప్ప, అజయ్, విష్ణు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు

### జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**మక్తల్ మే 09 (జనం సాక్షి)** మక్తల్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎల్లమ్మ కుంట రోడ్డు నుండి కొత్త గార్లపల్లి రోడ్డు ఏరియాలో పబ్లిక్ మీటింగ్ ఉన్నందున ఎస్పీ ఎలిప్యాడ్, సభా ప్రాంగణాన్ని పరిశీలించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొత్తం 600 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. మక్తల్ లో రాయల్ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి జిల్లా నుండి బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు సిబ్బందికి ఎస్పీ భద్రతాపరమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా బందోబస్తు మొత్తం 10 సెక్టార్లుగా విభజించి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాలలో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా పబ్లిక్ గ్యాలరీలో పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ సెక్టర్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ఎన్ లింగయ్య, కె సత్యనారాయణ, సిఐలు, యస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## స్వచ్ఛందంగా ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**కృష్ణ మే 09 (జనం సాక్షి)** మండలం గుడెబల్లూర్ గ్రామంలో గురువారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్లమెంట్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మన్నే శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పరిసర ప్రాంతాల్లో వివిధ గ్రామాల్లో వెళ్లి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో రైతులందరూ ప్రజలు కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమ్రేష్, వెంకటేష్, తిమ్మప్ప, మహేష్, సురేష్, అంజి, శివప్ప పాల్గొన్నారు.

# అలంపూర్‌లో బిఆర్ఎస్‌కి బిగ్ షాక్

## నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సంపత్ కుమార్



**మానవపాడు,మే 9 (జనం సాక్షి)** జోగులాంబ గద్వాల్ జిల్లా.. అలంపూర్ నియోజకవర్గం పరిధిలో మనవపాడు మండలం నుండి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ నాయుడు, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎండి సిరాజ్ ఆధ్వర్యంలో..కాంగ్రెస్ గూటికి చేరిన మానవపాడు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి. పెద్దపోతులపాడు గ్రామానికి చెందిన కీలక నేత సివిల్ కాంట్రాక్టర్ వెంకటేశ్వర్లు. భాస్కర్, ఈ సందర్భంగా శాంతినగర్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్.. ఈ సందర్భంగా వివరాల్లోకి వెళితే.. పదేళ్లుగా అధికార పార్టీలో కొనసాగిన మానవపాడు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి తన అనుచరులైన.. రాముడు, మద్దిలేటి, సోమన్న, బుడ్డన్న తో పాటు దాదాపు 60 మంది కార్యకర్తలతో శాంతినగర్ కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కండువా కప్పుకున్నారు. ఇదే క్రమంలో ఏ బూడిదపాడు గ్రామం నుండి జయరాముడు, రిటైర్డ్ వీఆర్ఏ జి రాముడు ఆధ్వర్యంలో 50 మంది కార్యకర్తలు సంపత్ కుమార్ చేతుల మీదుగా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పెద్దపోతుల పాడు గ్రామం నుండి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో 50 బీఆర్ఎస్ కార్యకర్తలు చేరారు. పదేళ్ల బీఆర్ఎస్ అవినీతి పాలనలో మగ్గిపై విసుకు చెందిన నాయకులు సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హర్షిస్తూ వారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ..అన్ని వర్గాలను కులాలను.. మతాలను కలుపుకుపోయే నిజాయితీ గల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన ప్రతి వ్యక్తి కాంగ్రెస్ కుటుంబ సభ్యులేనని ప్రతి ఒక్కరికీ న్యాయం చేకూరేలా రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీలను అమలు పరిచామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ పెద్దలు..నాయకులు,కార్య కర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సరీ చెట్ల పెంపకంలో నార్సింగ్ మండలానికి రాష్ట్రంలో ఆరవ స్థానం

### జిల్లా ఏపిడి అధికారిని రోజా

**వెల్దుర్తి మే 9 (జనం సాక్షి)** నర్సరీ చెట్ల పెంపకంలో నార్సింగ్ మండలానికి రాష్ట్రంలో ఆరవ స్థానం రావడం అందరికీ గర్వకారణం అని జిల్లా ఏపిడి అధికారిని విరోజా అన్నారు మండల పరిధిలోని తొమ్మిది గ్రామ పంచాయితీలకు సంబంధించి సోషల్ ఆడిట్ నిర్వహించామని పేర్కొన్నారు. ఈ ఆడిటింగ్‌లో టెక్నికల్ తప్పిదాల వల్ల, లెక్కల తప్పిదాల వల్ల, రికార్డులు సమర్పించకపోవడం వల్ల 37వేల 256లు రికవరీలు, 38వేల జరిమానాలు ఉన్నాయని తెలిపారు. వీటికి సంబంధించి బాధ్యులు కు నోటీసులు జారీ చేస్తామని, ఒకవేళ వీటికి సంబంధించిన లెక్కల రుజువులు సమర్పిస్తే అట్టి మొత్తానికి మినహాయింపు ఉంటుందని, లేని యెడల జరిమానాలు ఖచ్చితంగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఉపాధి హామీ కూలీలకు అన్ని గ్రామ పంచాయితీలలో ఇంత మంది ఉపాధి హామీ కూలీలకు 100 పని దినాలు కల్పించి వలసలను నివారించే భాధ్యత అందరిదీ అని, ఇప్పటికీ వరకు అందరి సహాయ సహకారాలు లభించాయని, ముున్ముందు కూడా ఇంకా బాగా చేయాలని విరోజా సంభందిత సిబ్బందికి తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలతో రైతుల వ్యక్తిగత పనులు కూడా చేయాలని, తద్వారా రైతులకు సహాయం చేసినట్లు అవుతుందని అన్నారు. వ్యక్తిగత పనుల గురించి వివరిస్తూ రైతుకు ఇంకుడు గుంత అవసరం ఉన్నా, భూమి చదును చేయాల్సి ఉన్నా, పండ్ల తోటలలో, కోళ్ల ఫారాలలో, పశువుల షెడ్ల లో ఉన్న పనులను చేయిస్తే కూలీలకు పనులు రైతులకు సహాయం, జీవ రాశులకు మేలు కలుగుతుందని వివరించారు. నర్సరీ, చెట్ల పెంపకంలో మండలానికి తెలంగాణలో 6వ స్థానం రావడం అందరికీ గర్వ కారణం అని, సంబంధించిన అధికారులకు, మండల ప్రజలకు శుభా కాంక్షలు తెలిపారు. దాదాపు అన్ని పంచాయితీలలో వంద శాతం చెట్లను సంరక్షించడం జరుగుతుందని అన్నారు. నార్సింగి మండలానికి ఇతర మండలాల వారు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీపీఓ శ్రీహరి, అంబుడ్స్మెన్ ప్రభాకర్, హెచ్ఆర్ రాజేందర్ రెడ్డి, ఎస్ ఆర్ పి జీవన్, ఎంపిడిఓ చెన్న రెడ్డిడీ ఆర్పీ లు, ఇంఛార్జి ఏపీ ఓ రాజేశ్వర్, టెక్నికల్ అసిస్టెంట్ స్వామి, వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు 13న వేతనంతో కూడిన సెలవు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈ నెల 13న జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కార్పొరేషన్ సంస్థలకు, పరిశ్రమాలకు, ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవును ప్రకటించిందనీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. నెగోషి యబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్ 1881 కింద ఈ మేరకు సెలవు ప్రకటిస్తూ మార్చి 19న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్త ర్వులు జారీ చేశారు.అలాగే తెలంగాణ ఫ్యాక్టరీస్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్–1974 కింద ఫ్యాక్టరీలు, షాపులు, ఇండస్ట్రియల్ అండర్టేకింగ్స్, ఎస్టాబ్లిష్మెంట్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు పోలింగ్ రోజు వేతనంతో కూడిన సెలవు ప్రకటి స్తూ మార్చి 22న రాష్ట్ర కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణికుముదిని ఉత్తర్వులు జారీ చేశారు. ప్రైవేటు సంస్థలు తమ ఉద్యోగులకు సెలవు ఇవ్వని పక్షంలో కార్మిక,ఎన్నికల చట్టాల కింద కఠిన చర్యలు తీసుకుంటామని ఆదే శించారు.

# బిజెపికి కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు పోటీయే కాదు

రాజకీయ లబ్ధికోసం కుట్రలు చేస్తున్నారని వాటిని తిప్పి కొట్టి బిజెపిని గెలిపించాలని కోరారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించిన సమయం రాజ్యాంగాన్ని అడ్డుకున్నదే కాంగ్రెస్ అని అయినా రాజ్యాంగంలో అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్ల ను చేర్చారని గుర్తు చేస్తారు. సమన్యాయం అభివృద్ధి సంక్షేమం బిజెపితోనే సాధ్యమవుతుందని అగ్రవర్ణాలలోని పేదలకు కూడా రిజర్వేషన్లు కల్పించిన చరిత్ర మోడీకి ఉందని అన్నారు. 272 స్థానాలలో కాంగ్రెస్ పార్టీకి పోటీ చేసేందుకు అభ్యర్థులేని పరిస్థితిలో ఉందని అమాయకులను మోసం చేయవద్దని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో పక్కా 400 ల సీట్లను కైవసం చేసుకుంటున్నట్లు కనుక నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుండి కూడా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నా విజయంతో ఈ ప్రాంతంలో రైల్వే లైన్లు పారిశ్రామిక కారిడార్ కేంద్రీయ విశ్వవిద్యాలయాల ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. జమ్మూ కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దుతో అక్కడ జర్వేషన్లను అమలు చేయడం జరిగిందని వివరించారు. దేవాలయాలు పర్యాటక రంగం అభివృద్ధి పై దృష్టి సారించడం జరుగుతుందని దీనివల్ల పేదలకు ఉపాధి కల్పన జరుగుతుందన్నారు. జిల్లాలోని ఉమామహేశ్వర దేవాలయం ను దేశంలోనే ప్రసిద్ధిగాంచిన క్షేత్రంగా తయారు చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో నాయకుడు కట్టా సుధాకర్ రెడ్డి జక్కా రఘునందన్ రెడ్డి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు మోసం చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రెండు లక్షల రైతుల రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను మోసగించి మళ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందు ప్రయత్నిస్తున్నారని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, కాంగ్రెస్ నమ్మి ప్రజలు మోసపోవద్దని ఆమె ప్రజలకు సూచించారు. అనంతరం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ పరిగి నియోజక వర్గంలో నుండి చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు భారీ మెజార్టీ వచ్చేలా పార్టీ శ్రేణులు బూతు స్థాయి నుండి కష్టపడి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల్ చైర్మన్ స్వామి గౌడ్, జిల్లా ఇంచార్జ్ గట్టు రామచంద్రరావు, బిఆర్ఎస్ యువ నాయకుడు అనిల్ కుమార్ రెడ్డి, జెడ్పిటిసి శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు పెంటనాయక్, బిక్షపతి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీ వెంకటయ్య, మాజీ ఎంపీపీ అలివేలు, అనురాధ, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోపాల్ రెడ్డి, పగిడాల్ మాజీ ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు రాజ్ కుమార్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, బాల కిష్టయ్య, రాఘవేందర్, గఫార్ ఖాన్, బోడి వెంకటయ్య వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# శ్రీనివాసపురం గ్రామాన్ని మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతా

నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గారిని గెలిపించాలి బిజెపి బీఆర్ఎస్ పార్టీ నాయకులను మోసపూరిత మాటలు నమ్మకండి ఎంపీ ఎన్నికల తర్వాత మీ వార్డులో ఉండే సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తాం.వనపర్తి పట్టణంలోకాంగ్రెస్ పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, స్థానిక కౌన్సిలర్ విభూది నారాయణ, వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మైనార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రహీం, కౌన్సిలర్లు బి వెంకటేశ్వర్లు, చీర్ల సత్యంసాగర్, లక్ష్మీ రవి యాదవ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు వాల్యా నాయక్ వనపర్తి ప్రముఖ వైద్యుడు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ ఉమ్మల్ల రాములు, తిరుమల మహేష్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, బీఆర్ఎస్‌లకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదు

## మద్దూర్ జెడ్పిటిసి గిరికొండల్ రెడ్డి



**చేర్యాల మే 09, (జనం సాక్షి) :** పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం తప్పదని కాంగ్రెస్ జిల్లా నాయకుడు, మద్దూర్ జెడ్పిటిసి గిరికొండల్ రెడ్డి అన్నారు. భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం ఉమ్మడి మద్దూరు మండలంలోని జాలపల్లిలో ఇంటింటా తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో బిజెపి అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు నీరసంగా ఉన్నారని అన్నారు. 10 సంవత్సరాల బిజెపి మతోన్మాద ఫాసిస్టు విధానాలతో దుర్మార్గపు రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను బ్యాంకుల్లో అప్పులు ఎగ్గొట్టిన కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారన్నారు. పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలతో పాటు రాష్ట్రాలకు ఇచ్చినటువంటి విభజన హామీలు ఉక్కు పరిశ్రమ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీలు తదితర పరిశ్రమలు నెలకొల్పడంలో పూర్తిగా బిజెపి ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు జమ చేస్తామని చెప్పి ఆ ఊసే లేదని ఇలాంటి మోసపూరిత బిజెపిని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి దోచుకున్న బీఆర్ఎస్ పార్టీలను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలన్నారు. ప్రజా సంక్షేమం కోరే కాంగ్రెస్ పార్టీని పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ధూళిమిట్ట మండల కన్వీనర్ వలబోజు నరసింహ చారి, మాజీ సర్పంచ్ లు బూర గంగాధర్, సిద్దిరాం రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి బందారం సాగర్, చెట్కూరి వెంకటేశం, చెట్కూరి ఆంజనేయులు, బంధారం సాయిలు, గుండెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదుకునే పార్టీ కాంగ్రెస్ ఆరిపోయే దీపం బిఆర్ఎస్

## మాజీ “ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి



**తూప్రాన్ మే 9( జనం సాక్షి):** అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్రంలో ఆరిపోయే దీపం బిఆర్ఎస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి అన్నారు. బిఆర్ఎస్‌లో మోసగాళ్ళు, దొంగలే మిగులుతారని అన్నారు. మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డి పల్లి గ్రామ మాజీ సర్పంచ్‌లు సంజీవ రెడ్డి, నాయకులు సింగి శేఖర్ రెడ్డి వారి 500 మంది అనుచరులతో కలిసి నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి నర్సారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బిఆర్ఎస్‌లో ఉంటే మోసపోవడం తప్ప ఏమిలేదని అన్నారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి, శేఖర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్‌లో ఉంటే విలువ లేదని ప్రజలకు సేవ చేయలేమని సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న సంక్షేమ పథకాలు అందర్నీ సంతృప్తి పరుస్తున్నాయని కాంగ్రెస్ లో చేరుతున్నట్లు వారు తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మాత్రమే మనుగడ సాగిస్తుందని అందుకే ప్రజలు కాంగ్రెస్‌ను విశ్వసిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో విసిగి వేసారిన మాజీ సర్పంచ్ భర్త డాక్టర్ నరాల పెంటయ్య ఆయన అనుచరులతో ఎంపీ అభ్యర్థి నీలం మధు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సాధు సత్యనారాయణ, సింగి మహిపాల్ రెడ్డి, రమేష్ చారి, మస్తాన్ పటేల్, రామిరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

**కొండపాక, మే 9(జనం సాక్షి):** మండలంలోని దుద్దెడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్,బీఎస్పీ పార్టీల నుండి జిల్లా సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జిల్లా డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డ్ మెంబర్ కొమ్ము స్వామి, బీఎస్పీ మండల అధ్యక్షుడు, కొమ్ము లక్ష్మణ్, చిన్ననర్సు కర్ణాకర్, బాకీ రవి,పల్లె రాజశేఖర్,రొడ్డ ప్రవీణ్, పల్లె స్వామి, కొమ్ము నర్సింలు, అరుణ్, కర్ణాకర్, సాయి, పల్లె రాజు, బాలకృష్ణ ,నాగరాజు, నరేష్, కృష్ణ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోహెడ వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

# నీలం మధును గెలిపించండి

**తూప్రాన్ మే 9(జనం సాక్షి) :** మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించండి రాహుల్ గాంధీని ప్రధానిగా చేయండి అని మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి మండల మాజీ ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ తెలిపారు. మండలంలోని హిమాంపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి అనంతరం ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. బడుగు బలహీన వర్గాల ముదిరాజ్ బిడ్డ మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు ఓటు వేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన పథకాలను ఎన్నికల అనంతరం అమలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శీలా యాదగిరి, నాయకులు మన్నె రవి, వెంకటయ్య, ముత్యాలు కుమార్, నవీన్, కృష్ణ, సత్తయ్య, మన్య స్వామి, మన్నె రాములు, బాలింగం గౌడ్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



**చిలప్ చెడ్ మే 09 (జనం సాక్షి):** మండలంలోని అజ్జమర్రి, బండపోతుగల్, ఫైజాబాద్ గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారి భూపాల్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనడం జరుగుతుందని, దళారులను నమ్మి మోసపోవద్దు అని చెప్పడం జరిగింది. అకాల వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది కావున రైతులు వారు ఎండబెట్టుకున్న ధాన్యాన్ని టార్పలిన్ కవర్లతో కప్పి ఉంచి ధాన్యాన్ని తడవకుండా చూసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ సోమక్కపేట సిబ్బంది నర్సింలు, కొనుగోలు కేంద్ర ఇన్చార్జి లు బాలరాజు, విజయ్, మల్లేష్, రమేష్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# నీలం మధు గెలుపు ఖాయం



**కొండపాక, మే 9(జనం సాక్షి):** నీలం మధు గెలుపు ఖాయమని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలే ఆయన విజయానికి దోహద పడతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు అన్నారు. గురువారం మండలంలోని వెలికట్టే గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతకుముందు ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు ప్రజల్లో బలంగా నాటుకున్నాయన్నారు. ప్రభుత్వ పథకాలే నీలం మధు గెలుపునకు దోహద పడతాయన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేశం, పిఎసిఎస్ డైరెక్టర్ బుర్గుల సురేందర్ రావు,వెలికట్టే గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతి ఉపాధ్యక్షుడు అమ్ముల కిషన్, కొమురవెల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మహేష్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మెరుగు ప్రభాస్, సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిర్వీర్యం తగదు

## సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు డిమాండ్



కొండాపూర్ మే: 9 (జనం సాక్షి)

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో గంగారం, తేర్ పోల్, మందా పూర్ గ్రామాల ఉపాధి హామీ పని ప్రదేశాలను పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నర్సిములు మాట్లాడుతూ.. ఉపాధి హామీ బతకాలంటే కేంద్రంలో బిజెపి ఓడాలని ఉపాధి హామీ కూలీలకు పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీని నిర్వీర్యం చేయడం కోసం శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నాయని, ఉపాధి హామీ నిర్వీర్యం అవుతే పేదల నోటికాడి కూడు లాక్కోవడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టం పనిచేసిన 15 రోజుల్లో కూలీ డబ్బులు ఇవ్వాలని చెబితే 2 నెలలైనా ఎందుకు డబ్బులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీళ్లు కచ్చితంగా ఉంచాలని పని ప్రదేశంలో దెబ్బలు తగిలితే మట్టిని పూసుకోవాల్సి వస్తుందని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి 800/- రూపాయలకు పెంచాలని, సంవత్సరంలో 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో జియో ట్యాగింగ్ వ్యవస్థను రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కె రాజయ్య బాబురావు అనిల్ శేఖర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ నర్సింలు ప్రభాకర్ చంద్రం రమేష్ విష్ణు హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బుదేరా గురుకుల కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్ ప్రధానం

మునిపల్లి, మే 9(జనం సాక్షి)



మునిపల్లి మండలం బుదేరా సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న అధ్యాపాకురాలు బోళ్ల మాధవికి ఇంగ్లీష్ విభాగం లో డాక్టరేటును ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రధానము చేసినట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ అరిఫా తెహాసిన్ తెలిపారు. ఆంగ్ల సాహిత్యంలో ఆఫ్రికాన్, అమెరికన్ మహిళా రచయిత్రుల పాత్ర అనే అంశంపై ఓయూ నుండి ఆచార్య కొండా నాగేశ్వరా రావు పర్యవేక్షణలో పరిశోధనలు చేశారన్నారు. జాతీయ, అంతర్జాతీయ పత్రికల్లో ఆమె పరిశోధనలు ప్రచురించారన్నారు. ఆమె ఖమ్మం జిల్లాలో ముష్టికుంటలో హై స్కూల్ విద్య పూర్తి చేసి, అంబేద్కర్ విశ్వవిద్యాలయం నుండి బిఎస్సి (బిజెడ్ సి )లో డిగ్రీ, ఓయూ నుండి ఎంఏ (ఇంగ్లీష్ ),ఆంధ్ర మహిళసభ కళాశాలలో కర్ణాటక సంగీతంలో డిప్లొమా,రెడ్ క్రాస్ సొసైటీ నుంచి ఉత్తమ అధ్యాపాకురాలిగా పురస్కారాన్ని అందుకున్నరన్నారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది ఆమెకు డాక్టరెట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్కార్‌ను గెలిపించాలి

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేషారెడ్డి

అల్లాదుర్గం మే 9 (జనం సాక్షి)

పేదల సంక్షేమం కోరే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ నెరవేరుస్తుందని అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీ పథకాల్లో 5 ఇప్పటికీ అమలు చేశామని, పంద్రాగస్టు నాటికి రుణమాఫీ చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కార్ ను బారి మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మాధవినేని రఘునందన్ రావును గెలిపించుకుందాం..!

## బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి

దౌల్తాబాద్ మే 9 (జనం సాక్షి)



కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావును గెలిపించుకుందామని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సర్వుగారి భూపాల్ రెడ్డి కోరారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలంటే, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మండల అధ్యక్షులు తుమ్మల గణేష్, మండల ప్రధాన కార్యదర్శి కురుమ గణేష్, బిజెపి పార్టీ గ్రామ అధ్యక్షులు మార్కంటి నర్సింలు, శక్తి కేంద్రం ఇంచార్జి బోరింగ్ శ్రీనివాస్, భూతు అధ్యక్షులు మొద్దు రాజు, సతీష్, బిజెపి సీనియర్ నాయకులు ముత్యంగారి రాములు, బీజేవైఎం అధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జ్ చిక్కుడు స్వామి, బి శ్రీనివాస్, కర్రోళ్ల కనకయ్య, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బీజేపీకి బుద్ధి చెప్పండి




## మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్

పుల్కల్ మే 9 (జనం సాక్షి)

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో జహీరాబాద్ పార్లమెంట్ ఆందోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ సెట్కార్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ పది సంవత్సరాల పాటు ఎంపీగా పనిచేసిన బిబి పాటిల్ అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ప్రజలకు రైతులకు అన్ని విధాల మోసం జరిగిందన్నారు. రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ హయాంలోని అన్ని విధాల అభివృద్ధి జరిగిందన్నారు. ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి సురేష్ సెట్కార్ కు భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సొంతగూటికి చేరుకున్న మాజీ ఉపసర్పంచ్

తూప్రాన్ మే 9( జనం సాక్షి) :



తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పడాల పల్లిలో ఇటీవల కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టి బిఆర్ఎస్ కొంతమంది కార్యకర్తలను వారు పార్టీలో చేర్చుకున్న పార్టీ విధానాల నచ్చక తిరిగి బిఆర్ఎస్‌లో చేరినట్లు పడాలపల్లి గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంది వెంకట్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అనుకూలమైనవి కాదని రైతుబంధు లేక విల విలలాడుతున్నారని కరెంటు కోతలతో ఇబ్బందులు పడుతున్నారని పండించిన వరి పంట కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో గ్రహించిన రైతులు మరియు నాయకులు బొంది వెంకట గౌడ్ ఆధ్వర్యంలో పడాలపల్లి మాజీ ఉపసర్పంచ్ వెంగలి కిష్టయ్య మరికొందరు బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.



# తంగళ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం

కోహెడ మే 09:(జనం సాక్షి ):

మండలం లోని తంగళ్లపల్లి గ్రామంలో హుస్నాబాద్ శాసనసభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకరన్న ఆదేశాల మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు చేతి గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. గ్రామంలోని ప్రధాన రహదారి గుండా ప్రచారం చేస్తూ ఎంపిగా వెలిచాల రాజేందర్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండిపల్లి నారాయణ గౌడ్, పాము శ్రీకాంత్, సత్య నారాయణ, సంపత్, రాజు, మీడియా ఇంచార్జి అబ్దుల్ రఫీ, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీజేపీ నాయకులు..!

హుస్నాబాద్, మే 09 (జనం సాక్షి)

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీజేపీ కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి, జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బూత్ అధ్యక్షులు మల్లం ప్రశాంత్, ఎర్రబెల్లి ప్రశాంత్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని 12, 13వ వార్డులో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తోట స్వరూప, బీజేపీ సీనియర్ నాయకులు, హుస్నాబాద్ పట్టణ మాజీ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారంలో ఏ గడపకు వెల్లినా అందరి నోటా ఒక్కటే మాట, ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ హయేగా, అని దేశంలో నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అవుతారని, ఆయనే ఈ దేశానికి రక్షణ కవచమని, సానుకూలంగా స్పందిస్తూ, కరీంనగర్లో బండి సంజయ్ కుమార్, దేశంలో మోదీ గ్యారంటీ పక్కా అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తోట స్వరూప, బీజేపీ సీనియర్ నాయకులు గుత్తికొండ విద్యాసాగర్, తోట సమ్మయ్య, రాజేందర్, నాగార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ రహిమోద్దిన్

దౌల్తాబాద్ మే 9 (జనం సాక్షి)



దౌల్తాబాద్ మండల పరిధిలో గువ్వలేగి గ్రామానికి యాదవరెడ్డి భార్య హారిక గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న మృతి చెందారు. విషయం తెలుసుకున్న దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు సయ్యద్ రహీమొద్దీన్ కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. వారితో పాటు వైస్ ఎంపీపీ అల్లి శేఖర్ రెడ్డి, మల్లేశం పల్లి మాజీ సర్పంచ్ దార సత్యనారాయణ ,నాయకులు మధుసూదన్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, ఎల్లమ్, రవి తదితరులు ఉన్నారు.



## మూడో సారి నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి కావాలి

**అల్లాదుర్గం మే 9 (జనం సాక్షి)**

ప్రజల మద్దతు బిజెపి పార్టీకి, ఉందని జహీరాబాద్ పార్లమెంటు పై బిజెపి జెండా ఎగరడం ఖాయమని గెలుపును ఎవరు ఆపలేరని బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం, మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి, కాల రాములు అన్నారు. బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్‌కు మద్దతుగా గురువారం ముస్లాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారని, దేశం సుభిక్షంగా ఉండాలంటే నరేంద్ర మోడీ సారిధ్యమే శ్రీరామరక్షని వారు అభిప్రాయపడ్డారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరా బాద్ ఎంపీగా బిబి పాటిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు వరప్రసాద్, సాయిలు గౌడ్, రమేష్, రవి, తదితరులు ఉన్నారు.



## కెసిఆర్‌కు ఇమామి జమీన్ కట్టిన మైనారిటీ నాయకులు సత్తార్

**తూప్రాన్ మే 9(జనం సాక్షి):**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు తూప్రాన్‌కు చెందిన మైనార్టీ నాయకులు సత్తార్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విజయం సాధించాలని అతనికి రక్షణగా ఉండాలని ఇమామి జమీన్( కుడి చేతికి రాఖీ) కట్టారు నర్సాపూర్‌కు వెళుతున్న క్రమంలో ఆయన తూప్రాలో ఇమామి జమీన్ కట్టించుకున్నారు.



## గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం

### నీళ్ల మధు గెలుపే ధ్యేయంగా ప్రచారం

**కొండాపూర్ మే 9 (జనం సాక్షి)**

మండల కేంద్రంలోని గంగారం గ్రామంలో సిపిఎం నాయకులు,కాంగ్రెస్ నాయకులు,పార్లమెంట్ ఎన్నికల ఇంటింటా ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ.. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు అధికారంలోకి వస్తే కులమత పరమైన హింస చర్యలకు దారి తీస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ తప్పని సరిగా రైతు రుణమాఫీ చేస్తుందని.కావున గ్రామంలో ప్రతి ఒక్కరు ప్రజలు గమనించి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, చంద్రం, నర్సిములు, హనుమంత్ రెడ్డి, మహ్మద్ రఫీ, రాజు, రఫీ, రమేష్, భుజంగం, రత్నమ్మ, బుచ్చమ్మ, సత్తెమ్మ పాల్గొన్నారు.

# రాయికోడ్ మండలంలో బిఆర్ఎస్‌కి భారీ షాక్

**రాయికోడు మే 9 (జనం సాక్షి)**

రాయికోడ్ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీగా షాక్ తగిలింది. మండల పరిధిలోని నాగ్వార్, ఇటికేపల్లి, మాటూరు, మామిడిపల్లి, తదితర గ్రామాలకు చెందిన సుమారు వందమంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మంత్రి దామోదర్ పార్టీ కండువాలు వేసి కాంగ్రెస్ లోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరు ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సురేష్ శెట్కార్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో నాగవర్ గ్రామానికి చెందిన బెగరి బుచ్చయ్య, జ్ఞానరత్నం, వారి అనుచరులు ఉండగా ఇటిక పల్లి మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, బిఆర్ఎస్ నాయకులు వీరయ్య, ప్రవీణ్ పార్టీలో చేరగా మామిడిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాబర్ పటేల్, గౌస్ పటేల్, ఇటుకపల్లి గ్రామానికి చెందిన యువకులు అలిగ శీను, మేదరి విజయ్ మల్కారి చింటూ లతోపాటు 100 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాయవాది జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏ ప్రభాకర్, ఇటుక పల్లి ఎంపీటీసీ పండరి, మాజీ ఎంపీటీసీ ఎన్ ఆగమయ్యా జ్ఞానేశ్వర్, పండరి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మహంకాళి, పలువురు నాయకులు ప్రజాప్రతినిధు తదితరులు ఉన్నారు.



# నేడు మక్తల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

### ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ మే 09 (జనం సాక్షి)**

మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎల్లమ్మకుంట రోడ్ లో పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి మద్దతుగా నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి బహిరంగసభకు పెద్దఎత్తున నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు. అధికారంలోకి వచ్చిన నాలుగున్నర నెలల్లోనే మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, పది లక్షలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పెంపు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ లాంటి గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందన్నారు. రైతుభరోసాకింద రైతులందరి అకౌంట్లలో నిధులు జమ చేశామని, ఆగస్ట్ 15వ తేదీలోపు 2 లక్షల రైతు రుణమాఫీ సైతం చేస్తున్నామని అన్నారు. కేవలం ఈదురుగాలులకు కరెంట్ స్థంభాలు పడిపోయి కరెంట్ పోతే వాటిని కరెంట్ కోతలుగా బీఆర్ఎస్ విమర్శిస్తోందని, ఇలాంటి వాటికి మక్తల్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెబుతారని అన్నారు. శుక్రవారం సాయంత్రం 3.30 గంటలకు నిర్వహించనున్న బహిరంగసభకు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, నేతలు బాలక్రిష్ణారెడ్డి, పోలీస్ పటేల్ చంద్రశేఖర్ రెడ్డి, గవినోళ్ల గోపాల్ రెడ్డి, ఎ.రవికుమార్, చెన్నయ్యసాగర్, అయూబ్ ఖాన్, కల్లూరి గోవర్దన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్, సీపీఐ నాయకులు ప్రచారం

**చేర్యాల మే 09 (జనం సాక్షి) :**

సిపిఐ పార్టీ బలపర్చిన కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని వారి మెజారిటీతో గెలిపించాలని కోరుతూ చేర్యాల మండలంలోని మాసిరెడ్డి పల్లి గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో కేసిఆర్ మోసపూరిత వాగ్దానాలు రాచరిక పాలనకు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడారని, బిజెపి పాలనలో మత రాజకీయాలు, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేయడం, విపరీతంగా నిత్యవసర సరుకుల ధరలు పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం మోపి ఈ దేశాన్ని దివాలా తీసిన బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిత్యం పాటుపడే కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకురావడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని, భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి బారి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి హైమద్, గణపురం వెంకటేష్, ఘనపురం బాల స్వామి, తోళ్ల వేణు, దప్పు రాజేందర్, తాటికొండ సుభాష్, పొడాల శివకృష్ణ, కర్రోల్ల మల్లయ్య, కర్రోళ్ల శ్రీనివాస్, ఎండి. సద్దాం, పెద్ద ముత్తని పోచయ్య, పల్లె రాజు, పెద్ద ముత్తని చందు, దప్పు రవి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ సభకు తరలిన కాంగ్రెస్ దండు



**శివ్వంపేట మే 9 జనంసాక్షి :**

మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటుగా మండల కేంద్రమైన శివ్వంపేట నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కింది స్థాయి శ్రేణులు నర్సాపూర్ పట్టణ శివారులో గురువారం జరిగిన రాహుల్ గాంధీ జన జాతర సభకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ దండు శివ్వంపేట మండలం నుంచి కదిలి వెళ్ళింది. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన శివ్వంపేట లో ర్యాలీ నిర్వహించి, పటాకులు కాల్చి నర్సాపూర్ తరలి వెళ్లారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కమల పూల్ సింగ్, లక్ష్మికాంత్ రావు, పీఏసీఎస్ ఛైర్మన్ చింతల వెంకట్ రాం రెడ్డి, వైస్ ఛైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి, మాధవరెడ్డి, వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాసంపల్లి శ్రీను, మన్నే నర్సింలు, శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా, నాయకులు సోని రవి నాయక్, మంతూరి రమేష్, కొడకాంచి శ్రీనివాస్ గౌడ్, నరేష్, కొడకాంచి గణేష్ గౌడ్, జంగం వెంకటేష్, విష్ణువర్ధన్ రెడ్డి నాతోపాటు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.